జంతు ప్రపంచం

జీర్ణ వ్యవస్థ

జంతువుల్లో జీర్ణవ్యవస్థ

1. ఆహార పదార్థాల్లో ఉండే స్థూల క్లిష్ట అణువులను, సరళ సూక్ష్మ అణువులుగా మార్చే క్రియ?

జ. జీర్ణక్రియ

2. బహుకణ జీవుల్లో జీర్ణవ్యవస్థ ఏ విధంగా ఉంటుంది?

జ. బోలుగా, గొట్టం లాగా

3. జీర్ణవ్యవస్థలో ఎన్ని రకాల కణాలు ఉన్నాయి? అవి ఏవి?

జ. 3. 1) కండర కణాలు 2) గ్రంధి కణాలు 3) ఉపకళా కణాలు

4. ఆహారాన్ని కదిలించడానికి ఉపయోగపడే కణాలు?

జ. కండర కణాలు

5. ఎంజైములను విడుదల చేసే కణాలు?

జ. గ్రంధి కణాలు

6. జీర్ణక్రియ వల్ల ఏర్పడ్డ సరళ పదార్థాలను గ్రహించి రక్తంలోకి పంపే కణాలు?

జ. ఉపకళా కణాలు

7. కణాలకు వెలుపల ఉండే ఖాళీ ప్రదేశంలో జరిగే జీర్ణ క్రియ?

జ. కణ బాహ్య జీర్ణ క్రియ

8. ప్రోటోజోవా జీవుల్లో పోషణ ఏ రకానికి చెందింది?

జ. జాంతవ భక్షణ

9. ఏకకణ జీవుల్లో ఉండే జీర్ణ క్రియ ఏ పద్ధతి అనుసరించి జరుగుతుంది?

జ. కణాంతర జీర్ణక్రియ

10. కణాంతర జీర్ణక్రియ ఎక్కడ జరుగుతుంది?

జ. లైసోసోములో

11. జల విశ్లేషణ చర్యలను ప్రేరేపించే ఎంజైములను ఏమంటారు?

జ. జలవిశ్లేషణ ఎంజైములు

12. జీర్ణ వ్యవస్థ కుడ్యంలో ఉండే గ్రంధి కణాలు, ఎంజైములు, ఇతర పదార్థాలు విడుదల చేసే ద్రవం?

జ. జీర్ణరసం

13. నీటి అణువుని చేర్చి మరో అణువుని విచ్ఛేదన చేయడాన్ని ఏమంటారు?

జ. జలవిశ్లేషణం

14. జీర్ణక్రియలో జలవిశ్లేషణ చర్య వల్ల ఏర్పడే పదార్థాలను ఏమంటారు?

జ. ఉత్పాదితాలు

15. జీర్ణక్రియలో పాల్గొనే ఎంజైములనేమంటారు?

జ. జీర్ణక్రియా ఎంజైములు

16. ఎంజైము చైతన్య రహిత రూపాన్ని సూచించడానికి దాని పేరు చివర చేర్చే పదం?

జ. 'జెన్'

17. పెప్సిన్ చైతన్య రహిత రూపాన్ని ఏమంటారు?

జ. పెప్సినోజెన్

18. పెప్సినోజెన్ దేని సమక్షంలో పెప్సిన్‌గా మారుతుంది?

జ. హైడ్రోజన్ క్లోరైడ్

19. ఎంజైములు చర్య జరిపే క్లిష్టమైన అణువుని ఏమంటారు?

జ. అధస్త పదార్థం

20. కొవ్వులను జీర్ణం చేసే ఎంజైమ్?

జ. లైపేజ్

21. ప్రొటీన్‌లపై చర్య జరిపే ఎంజైములు?

జ. ప్రోటియేజ్‌లు

22. వృక్ష కణాల కణకవచం దేనితో నిర్మితమైంది?

జ. సెల్యులోజ్

23. శాఖాహారుల ఆహారంలో ముఖ్యమైన భాగం?

జ. సెల్యులోజ్

24. సెల్యులోజ్‌ను జీర్ణం చేసే ఎంజైమ్?

జ. సెల్యులేజ్

24. నెమరు వేసే జంతువుల్లో ఏ రకం దాంతాలుండవు?

జ. రదనికలు

25. ఆహారాన్ని తీసుకున్న తర్వాత, జంతువులు దానిని తిరిగి నోటిలోకి తెచ్చి నెమ్మదిగా, విరామంగా నమిలే ప్రక్రియ?

జ. నెమరు వేయడం

26. నెమరు వేసే జంతువుల్లో జీర్ణాశయం ప్రథమ భాగం?

జ. ప్రథమ అమాశయం

27. ఆవు జీర్ణ వ్యవస్థలో రెండో భాగం?

జ. జాలకం

28. ఆవుల జీర్ణాశయంలో అతి పెద్ద భాగం?

జ. ప్రథమ అమాశయం

29. జంతువుల్లో పాక్షికంగా జీర్ణమైన ఆహారాన్నేమంటారు?

జ. కడ్

30. జంతువుల్లో సెల్యులోజ్‌ను జీర్ణం చేసే సూక్ష్మజీవులు?

జ. ప్రోటోజోవా, బాక్టీరియా

31. జంతువుల్లో గడ్డిని, మొక్కలను ముక్కలుగా చేయడానికి ఉపయోగజడే పళ్లు?

జ. కత్తెర పళ్లు (కుంతకాలు)

32. జంతువుల్లో జీర్ణమైన ఆహారంలోని నీరు, బైకార్బొనేట్ల శోషణ ఎక్కడ జరుగుతుంది.?

జ. తృతీయ అమాశయంలో

33. జంతువుల్లో విస్వాభావకరణం ఎక్కడ జరుగుతుంది?

జ. చతుర్ధ అమాశయం

34. జంతువుల జీర్ణాశయంలోని ఏభాగంలో ఆమ్లం ఉత్పత్తి అవుతుంది?

జ. చతుర్ధ అమాశయంలో

35. నెమరు వేసే జంతువుల జీర్ణాశయంలో సెల్యులోజ్ స్రవించే సూక్ష్మజీవులు ఎక్కడ ఉంటాయి?

జ. ప్రథమ అమాశయంలో

36. నెమరు వేసే జంతువుల్లో గ్లూకోజ్ అణవు కిణ్వన ప్రక్రియ ద్వారా ఏర్పడే పదార్థాలు?

జ. ప్రొపియోనిక్, బ్యూటైరిక్ ఆమ్లాలు

37. మల కబళనం ప్రదర్శించే జంతువు?

జ. కుందేలు

38. కొన్ని శాఖాహారులు సెల్యులోజ్‌ను జీర్ణం చేయడానికి ఏ అవయవాన్ని ఉపయోగించుకుంటాయి?

జ. ఉండూకం (**Appendix**)

39. నెమరువేసే జంతువుల్లో జీర్ణక్రియ దేనికి ఉదాహరణగా చెప్పొచ్చు?

జ. సహజీవనానికి

40. సెల్యులోజ్ అణువు వేటితో నిర్మితమైంది?

జ. గ్లూకోజ్ అణువుతో

41. నెమరు వేసే జంతువుల్లో సూక్ష్మజీవులు ఉండే స్థానం?

జ. ప్రథమ అమాశయం

42. నెమరు వేసే జంతువుల జీర్ణవ్యవస్థలో సూక్ష్మజీవులు ఉండే స్థానం?

జ. చతుర్థ అమాశయం

మానవుని జీర్ణవ్యవస్థ

43. మానవుని జీర్ణవ్యవస్థలోని భాగాలు?

జ. నోరు, ఆస్యకుహరం, గ్రసని, ఆహారవాహిక, జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగు, పురీషనాళం, పాయువు.

44. నోటిద్వారా ఆహారాన్ని తీసుకోవడాన్ని ఏమంటారు?

జ. అంతర్గ్రహణం

45. జీర్ణవ్యవస్థ ద్వారం?

జ. నోరు

46. నోటిలోని కుహరాన్ని ఏమంటారు?

జ. ఆస్యకుహరం

47. మొట్ట మొదట జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?

జ. ఆస్యకుహరంలో

48. మానవుని నోటిలోని విసిరేపళ్లను ఏమంటారు?

జ. చర్వణకాలు

49. ప్రౌడ మానవుడిలో దంతాల సంఖ్య?

జ. 32

50. మానవుడి దంత సూత్రం?

జ. 2/2, 1/1, 2/2, 3/3

51. చెవికి దగ్గరగా ఉండే లాలాజల గ్రంథులు?

జ. పెరోటిడ్ గ్రంథులు

52. ఆస్యకుహరంలో ఉన్న లాలాజల గ్రంథులు?

జ. 3 జతలు

53. లాలా జలంలో ఉండే ఎంజైము?

జ. ఎమైలేజ్ లేదా టయలిన్

54. ఎమైలేజ్ ముడి పదార్థాలను ఏ రూపంలోకి మార్చుతుంది?

జ. డెక్స్ట్రీన్లు, మాల్టోజ్ చక్కెరలుగా

55. ఆస్యకుహరం వెనుక భాగాన్ని ఏమంటారు?

జ. గ్రసని

56. నోటిలో ఆహారం వాయు నాళంలోకి పోకుండా కాపాడే త్వచం?

జ. ఉపజిహ్విక

57. జీర్ణ వ్యవస్థలోని గ్రసని, జీర్ణాశయాన్ని కలిపే భాగం?

జ. ఆహార వాహిక

58. ఆహారాన్ని ఆహార వాహికలోకి పంపడం ఎటువంటి చర్య?

జ. నియంత్రిత చర్య

59. ఆహారవాహికలో ఉండే కదలికలను ఏమంటారు?

జ. పెరిస్టాలిటిక్ కదలికలు

60. ఆహారవాహిక జీర్ణాశయంలోకి తెరుచుకునే భాగాన్నేమంటారు?

జ. హార్థిక జీర్ణాశయం

61. జీర్ణాశయం ఆంత్రమూలంలోకి తెరచుకునే భాగం?

జ. జఠర నిర్గమ జీర్ణాశయం

62. జీర్ణాశయ కుడ్యంలోని కండరాలు?

జ. అనియంత్రిత కండరాలు

63. జీర్ణాశయంలో ఆహారం బాగా కలియడానికి కారణం?

జ. అనియంత్రిత కండరాలు

64. జఠర నిర్గమ జీర్ణాశయం ఆంత్రమూలంలోకి తెరచుకునే ద్వారాన్ని రక్షిస్తూ ఉండే కవాటం?

జ. జఠర నిర్గమ సంవరిణి

65. జీర్ణాశయ కుడ్యంలో ఉన్న గ్రంథులు?

జ. జఠర గ్రంథులు

66. జఠర గ్రంథులు స్రవించే రసం?

జ. జఠర రసం, మ్యూసిన్ అనే శ్లేష్మ పదార్థం

67. జఠర రసంలో ఉండే ఆమ్లం?

జ. హైడ్రో క్లోరికామ్లం

68. ఆహారంలోని బాక్టీరియాను చంపేది?

జ. హైడ్రో క్లోరికామ్లం

69. జఠరరసంలో ఉండే ఎంజైములు?

జ. పెప్సిన్, లైపేజ్

70. చైతన్య రహిత పెప్సినోజెన్‌ను చైతన్యవంతమైన పెప్సిన్‌గా మార్చేది?

జ. HCl

71. ప్రొటీన్లను, పెప్టోనులు, ప్రోటియోజ్‌లుగా మార్చే ఎంజైమ్?

జ. పెప్సిన్ 1

72. కొవ్వులను, కొవ్వు ఆమ్లాలు, గ్లిసరాల్‌గా మార్చే ఎంజైమ్?

జ. లైపేజ్

73. చిన్న పిల్లల్లో పాలను పెరుగ్గా మార్చే ఎంజైమ్?

జ. రెనిన్

74. ఆంత్రమూలంలోకి చేరిన ఆహారపు ముద్దలను ఏమంటారు?

జ. కైమ్ (Chyme)

75. ఆంత్రమూలం ఏ ఆకారంలో ఉంటుంది?

జ. 'U' ఆకారంలో

76. ఆంత్రమూలంలోకి చేరే రసాలు?

జ. పైత్యరసం, క్లోమరసం

77. జఠర నిర్గమ సంవరిణి మూసుకోవడం, తెరచుకోవడం ఎటువంటి చర్య?

జ. అనియంత్రిత చర్య

78. పైత్యరసాన్ని స్రవించేది?

జ. కాలేయం

79. పైత్య రసాన్ని తాత్కాలికంగా నిల్వచేసే భాగాన్ని ఏమంటారు?

జ. పిత్తాశయం

80. పైత్యరసంలో ఉండే పైత్యరస వర్ణకాలు?

జ. బిలీరూబిన్, బిలీవర్డిన్

81. పైత్యరస లవణాలు?

జ. సోడియం కొలేట్, సోడియం డీ ఆక్సీ కాలేట్

82. పైత్యరస లవణాలు కొవ్వులను అతి సూక్ష్మ కొల్లాయిడ్ రేణువులుగా మార్చడాన్ని ఏమంటారు?

జ. ఎమల్సిఫికేషన్ లేదా ఎమల్సీకరణం

83. పైత్యరసనాళంలో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే పైత్యరసం రక్తంలో కలిసి శరీరంలో ప్రసరణం చెందడం వల్ల కళ్లు, చర్మం పసుపు పచ్చగా మారడాన్ని ఏమంటారు?

జ. పచ్చకామెర్లు (Jaundice)

84. జీర్ణాశయానికి దిగువగా ఆంత్రమూలానికి ఎడమ వైపున ఉండే గ్రంధి?

జ. క్లోమం

85. క్లోమ రసాన్ని స్రవించే క్లోమ భాగం?

జ. నాళ క్లోమ గ్రంధి భాగం

86. క్లోమ రసంలో ఉండే ముఖ్యమైన ఎంజైములు?

జ. ట్రిప్సిన్, కైమోట్రిప్సిన్, ఎమైలేజ్, లైపేజ్

87. చైతన్యరహిత ట్రిప్సినోజన్, కైమో ట్రిప్సినోజన్ ఎంజైములను చైతన్య రూపంలోకి మార్చే ఎంజైమ్?

జ. ఎంటిరో కైనేజ్

88. పెప్సిన్ చర్య వల్ల, పాక్షికంగా జల విశ్లేషణం చెందిన ప్రొటీన్‌లను పాలి పెప్టైడులుగా మార్చే ఎంజైమ్?

జ. కైమోట్రిప్సిన్

89. పిండి పదార్థాల మీద పనిచేసి వాటిని డెక్స్‌ట్రిన్లు, మాల్టోజ్ చక్కెరగా మార్చే ఎంజైమ్?

జ. ఎమైలేజ్

90. క్లోమరసంలోని నాళగ్రంధి కాకుండా మిగిలిన భాగాన్ని ఏమంటారు?

జ. ఏలెట్స్ ఆఫ్ లాంగర్ హాన్స్ లేదా లాంగర్ హాన్స్ పుటికలు

91. చిన్న పేగు కొలతలు?

జ. పొడవు–6 మీటర్లు వెడల్పు–3 సెం.మీ.

92. చిన్న పేగు పూర్వభాగం లేదా ప్రారంభ భాగాన్ని ఏమంటారు?

జ. ఆంత్రమూలం

93. చిన్న పేగు మధ్య భాగాన్ని ఏమంటారు?

జ. జెజునమ్

94. చిన్న పేగు చివరి భాగాన్ని ఏమంటారు?

జ. శేషాంత్రికం

95. చిన్న పేగు కుడ్యంలో ఉండే కణాలు విడుదల చేసే శ్లేష్మం, ఎంజైములతో కూడిన ఆంత్రరసం?

జ. సక్కస్ ఎంటిరీకస్

96. శేషాంత్రికం పెద్దపేగుతో కలిసే చోట ఉండే భాగం?

జ. ఉండుకం

97. ఆంత్రరసంలో ఉండే ఎంజైములు?

జ. ఎంటిరోకైనేజ్, పెప్టిడేస్, లైపేస్, సుక్రోస్, న్యూక్లియో టైడేస్, న్యూక్లియో సైడేస్

98. జీర్ణక్రియ వల్ల ఏర్పడ్డ అంత్య ఉత్పన్నాలు ఎక్కడ శోషణం చెందుతాయి?

జ. చిన్న పేగులో

99. జీర్ణక్రియ వల్ల ఏర్పడ్డ అంత్య ఉత్పన్నాలు రక్తాన్ని చేరడాన్ని ఏమంటారు?

జ. శోషణం

100. పేగు లోపలి గోడల్లో ఉండే వేళ్లలాంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. చూషకాలు

101. చిన్న పేగు, పురీషనాళానికి మధ్యలో ఉండే భాగం?

జ. పెద్ద పేగు

102. మెత్తగా ఘనరూపంలో ఉండే మలం ఎక్కడ ఏర్పడుతుంది?

జ. పెద్ద పేగు

103. మలం పాయువు ద్వారా బయటకు విసర్జించడాన్ని ఏమంటారు?

జ. మల విసర్జనం

104. మానవుడిలో అవశేషావయవం?

జ. ఉండుకం

105. ఆహారం గ్రసని నుంచి ఆహార వాహికను చేరడాన్ని ఏమంటారు?

జ. మింగడం

106. మానవుడి కాలేయంలోని తమ్మెల సంఖ్య?

జ. 4

107. స్వయం ఉత్ప్రేరణకు తోడ్పడే ఎంజైమ్?

జ. ట్రిప్సిన్

108. మిశ్రమ గ్రంధి అని దేన్ని అంటారు?

జ. క్లోమం